ChimataMusic.com

# అదే నీవు.. అదే నేను.. అదే గీతం పాడనా

**చిత్రం: అభినందన (1988)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఆ ఆహా హా హా

ఆ ఆ ఆ.. ఆ ఆ ఆ

అ అ ఆ.. అ అ ఆ.. అ అ ఆ

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా॥

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా॥

కథైనా.. కలైనా.. కనులలో చూడనా॥

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా॥

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా॥

**చరణం 1:**

కొండా కోన గుండెల్లో ఎండా వాన లైనాము..

కొండా కోన గుండెల్లో ఎండా వాన లైనాము

గువ్వా గువ్వ కౌగిల్లో గూడుచేసుకున్నాము

అదే స్నేహము..అదే మోహము..

అదే స్నేహము..అదే మోహము..

ఆది అంతం ఏదీ లేని గానము!!

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా!!

కథైనా.. కలైనా.. కనులలో చూడనా!!

**చరణం 2:**

నిన్నా రేపు సందెల్లో నేడై వుందామన్నావు..

నిన్నా రేపు సందెల్లో నేడై వుందామన్నావు

కన్నీరైన ప్రేమల్లో పన్నీరౌదామన్నావు!!

అదే బాసగా.. అదే ఆశ గా..

అదే బాసగా.. అదే ఆశ గా

ఎన్ని నాళ్ళీ నిన్న పాటె పాడను??

అదే నీవు.. అదే నేను

అదే గీతం పాడనా!!

**కథైనా.. కలైనా.. కనులలో చూడనా!!**

**అదే నీవు.. అదే నేను**

**అదే గీతం పాడనా!!**